స్వర్ణాంధ్ర అధ్యాపకునికి డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న మూర్తి

ప్రజాశక్తి - నరసాపురం

స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ జివిఎల్ఎస్.మూర్తికి డాక్టరేట్ లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ఒడిశ్శా రాష్ట్రానికి చెందిన గైట్ యూనివర్సిటీ మూర్తికి డాక్టరేట్ లభించిందన్నారు. డాక్టర్ రాంప్రసాద్ నాయక్, అంజన్ కుమార్ పర్యవేక్షణలో మూర్తి ఈ డాక్టరేట్ పొందారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్ తదితరులు మూర్తిని అభినందించారు.

పింఛన్లు.. లంచాలు..!

విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల వెరిఫికేషన్‌లో భారీ దోపిడీ

రూ.3 వేల నుంచి రూ.8 వేల వరకూ వసూలు

మీకు అనుకూలమైన పర్సంటేజ్ వేస్తామంటూ మాయమాటలు

భీమడోలు హాస్పటల్ వెరిఫికేషన్‌లో యథేచ్ఛగా లంచాల పర్వం

మిగిలిన హాస్పటల్స్‌లోనూ విచారణ చేస్తే వెలుగులోకి మరిన్ని అంశాలు

రెండు జిల్లాల్లో 60 వేల వరకూ విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు


ఏలూరులో పింఛన్ల పరిశీలన (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) పింఛన్ల వెరిఫికేషన్ కొంతమంది వైద్యులు డబ్బులు దండుకునేందుకు వరంగా మారింది. 'మళ్లీ మీకు పింఛన్ రావాలంటే అడిగినంత లంచం ఇచ్చుకోవాలలి' అంటూ హుకుం జారీ చేసి మరీ వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. భీమడోలు ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న పింఛన్ల వెరిఫికేషన్‌లో పెద్దఎత్తున లంచాల పర్వం సాగుతున్నట్లు పింఛన్‌దారులు ఘొల్లుమంటున్నారు. పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతున్న మిగిలిన హాస్పటల్స్‌లో పరిస్థితి ఏమిటో ఉన్నతాధికారులు విచారణ చేస్తే నిజాలు నిగ్గు తేలనున్నాయి. ఏలూరు జిల్లాలో 2,59,685 పింఛన్లను లబ్ధిదారులకు ప్రతినెలా అందిస్తున్నారు. ఇందులో 33,086 విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 2.24 లక్షల పింఛన్లు ఉండగా 27 వేలు వరకూ విభిన్న ప్రతిభావంతుల పింఛన్లను అందిస్తున్నారు. రెండు జిల్లాల్లో దాదాపు 40 వేల విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల జారీకి సంబంధించి అవకతవకలు జరిగాయని కూటమి ప్రభుత్వం భావించి విచారణ ప్రారంభించింది. దీంతో విభిన్న ప్రతిభావంతుల పింఛన్‌దారులను వెరిఫికేషన్ చేసి మరోసారి సర్టిఫికెట్ల జారీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏలూరు జిల్లాలో ఏలూరు సర్వజన ఆసుపత్రి, నూజివీడు, కైకలూరు, జంగారెడ్డిగూడెం, భీమడోలు ప్రభుత్వాసుపత్రుల్లో పింఛన్ల వెరిఫికేషన్ సాగుతోంది. ప్రతి వారం బుధ, గురు, శుక్రవారాల్లో ఈ వెరిఫికేషన్ ప్రక్రియ సాగుతోంది. రోజుకు 60 పింఛన్లను వెరిఫికేషన్ చేసేలా ఏర్పాట్లు చేశారు. వెరిఫికేషన్ పింఛన్లకు సంబంధించిన జాబితా డిఆర్‌డిఎ నుంచి ఎంపిడిఒకు చేరుతోంది. స్లాట్ తేదీని బట్టి జాబితాలోని పింఛన్‌దారులను అక్కడి అధికారులు పంపిస్తారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి, నూజివీడులో చెవి, మానసిక ఇతర సమస్యలతో ఉన్న పింఛన్‌దారులను పరిశీలిస్తుండగా, భీమడోలు, కైకలూరు, జంగారెడ్డిగూడెం ఆసుపత్రుల్లో ఎముకల (ఆర్థోపెడిక్) సమస్యలతో పింఛన్ అందుకుంటున్న వారిని వెరిఫికేషన్ చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం, భీమవరం ఆసుపత్రుల్లో విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన పింఛన్ల వెరిఫికేషన్ సాగుతోంది.

భీమడోలు ఆసుపత్రి పింఛన్ల వెరిఫికేషన్‌లో లంచాల పర్వం

విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల వెరిఫికేషన్‌కు సంబంధించి ప్రతి ఆసుపత్రిలోనూ స్థానిక డాక్టర్లను కాకుండా వేరే ప్రాంతాల్లో పని చేసే డాక్టర్లను నియమించారు. భీమడోలులోనూ అదేవిధంగా నియమించారు. ఇక్కడకు వెరిఫికేషన్‌కు వస్తున్న విభిన్న ప్రతిభావంతుల పింఛన్‌దారుల నుంచి వెరిఫికేషన్ ప్రక్రియ చేసే డాక్టర్లు, అక్కడ సిబ్బంది పెద్దఎత్తున లంచాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉంగుటూరు మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి రూ.ఐదు వేలు వసూలు చేసినట్లు బయటికి పొక్కడంతో అసలు విషయం బయటపడింది. సొమ్ములిస్తే మీకు పింఛన్ వచ్చే విధంగా పర్సంటేజ్ వేస్తాం.. లేదంటే అంతే అన్నట్లు వెరిఫికేషన్‌కు వచ్చే పింఛన్‌దారులను బెదిరించి, భయపెట్టి ప్రతిఒక్కరి నుంచి వసూళ్ల పర్వం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. అమాయకత్వంతో అంతా సొమ్ము చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. లబ్ధిదారుల స్థోమతను బట్టి రూ.3 వేల నుంచి రూ.ఎనిమిది వేల వరకూ సొమ్ము వసూలు చేస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. కొంతమంది సొమ్ము లేకపోవడంతో ఇంటికి ఫోన్ చేసి అప్పు తెచ్చి మరీ చెల్లిస్తున్నారని తెలుస్తోంది. కొంతమంది ఫోన్ ద్వారా సైతం డబ్బులు చెల్లించినట్లు సమాచారం. వారంలో మూడు రోజులు వెరిఫికేషన్ ప్రక్రియ సాగుతోంది. రోజుకు 60 మంది పింఛన్‌దారులను వెరిఫికేషన్ చేస్తున్నారు. ఒక్కో పింఛన్‌దారు నుంచి రూ.మూడు వేలు వసూలు చేసినా రోజుకు దాదాపు రూ.రెండు లక్షలకు వరకూ ఉంటుంది. ఇక ఐదు వేలు, ఎనిమిది వేలు వసూలు చేస్తే భారీగా దోపిడీ జరుగుతున్నట్లే. బయటికి చెబితే తమ పింఛన్ ఆగిపోతుందేమోననే భయంతో ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఉంది. దీనిపై ఉన్నతాధికారులు పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని పింఛన్‌దారులు కోరుతున్నారు. మిగిలిన ఆసుపత్రుల్లో జరుగుతున్న వెరిఫికేషన్‌పైనా జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేయిస్తే మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

డాక్టర్ కె. పాల్ సతీష్‌కుమార్, డిసిహెచ్ఎస్

విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల వెరిఫికేషన్‌లో డబ్బులు వసూలు చేసిన వారిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకూ నా దృష్టికి రాలేదు. ఫిర్యాదు చేయడానికి ఎటువంటి భయమూ అక్కర్లేదు. ఫిర్యాదుదారుల పేర్లు బయటికి రాకుండా గోప్యంగా ఉంచుతాం.

అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం


విద్యార్థినికి పురస్కారం అందిస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, విద్యాశాఖాధికారులు

ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు

జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ

ఉమ్మడి పశ్చిమగోదావరి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ

ప్రజాశక్తి - ఏలూరు

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం మంచి శుభపరిణామం అని జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. జెడ్‌పి మినీ సమావేశ మందిరంలో 2024-25వ సంవత్సరం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో జెడ్‌పి పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు గురువారం నిర్వహించిన ప్రతిభా పురస్కాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారని, నిర్ణీత విద్యార్హతలతోపాటు పోటీ పరీక్షల్లో అర్హత సాధిస్తేనే ఉపాధ్యాయులుగా పాఠశాలల్లో నియమిస్తారనే విషయం గమనంలో ఉంచుకోవాలన్నారు. తాము చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ఇన్ని సౌకర్యాలు అప్పుడు లేవని అన్నారు. గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు విజయ కేతనం స్టడీ మెటీరియల్ మూడు నెలల ముందుగా మాత్రమే ఇచ్చామన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఆగస్టు లేదా సెప్టెంబరు నెలల్లో ఆ స్టడీ మెటీరియల్ తప్పక అందిస్తామని తెలిపారు. ఏలూరు జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, పశ్చిమగోదావరి జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ పురస్కారాలు ఆరుగురికి అందించారు. ఏలూరు జిల్లా పెదపాడు విద్యార్థిని కలిపిండి నీహారిక, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు విద్యార్థిని కొల్లి శానవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. విజయకేతనం స్టడీ మెటీరియల్ విజయానికి ఒక దిక్సూచి అయిందని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి రాష్ట్రానికి, దేశానికి మంచి సేవలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ కె.భీమేశ్వరరావు, డిఇఒలు ఎం.వెంకట లక్ష్మమ్మ, ఇ.నారాయణ, డిసిఇబి కార్యదర్శి ఎ.సర్వేశ్వరరావు, డివైఇఒ ఎస్.రవీంద్రభారతి, ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, జెడ్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా వరి రకాలు ఎంపిక చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

పెనుమంట్ర: మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా వరిలో రకాలను రైతులు ఎంపిక చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులకు హితవు పలికారు. గురువారం మార్టేరు లోని ఎన్.జి.రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం లో జరిగిన గోదావరి మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి తొలి రోజు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఆమె మాట్లాడారు. మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి విడుదల చేసిన వరి రకాలు ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం భారతదేశంలో 33 శాతం విస్తీర్ణంలో సాగుచేస్తున్నారని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన స్వర్ణ రకం ఈ పరిశోధనా స్థానం నుండి విడుదలకావడం ఎంతో గర్వకాంఐమన్నారు. పిఆర్ 126 రకానికి ప్రత్యామ్నాయ రకాలైన ఎంటియు 1290, ఎంటియు 1293, ఎంటియు 1273 రకాలు ప్రదర్శనా క్షేత్రాల రూపంలో సాగుచేసి, రైతుల అభిప్రాయాలను తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాల కులు పివి.సత్యనారాయణ ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారులు జెడ్.వెంకటేశ్వరావు, ఎస్‌కె.భాషా, మాధవరావు, శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలి

జిల్లా ప్రత్యేకాధికారి ఎ.సూర్యకుమారి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

మండలంలోని చినఅమిరం మూడో నంబరు అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, వికలాంగ, వయోవృద్ధుల శాఖ సెక్రటరీ, జిల్లా ప్రత్యేకాధికారి ఎ.సూర్యకుమారి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు నేర్పిస్తున్న విద్యా బోధనలు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు పట్టి పరిశీలించారు. 15 మంది పిల్లలకు 9 మంది ఉండడం గమనించి పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రానికి పంపేలా తల్లులను ప్రోత్సహించాలన్నారు. వారికి అందిస్తున్న ఆహారం మెనూ, ఆరోగ్య వివరాలను రిజిస్టర్ పరిశీలించి పిల్లలు బరువు, ఎత్తును స్వయంగా పరిశీలించారు. చిన్నారుల పోషణ యాప్ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ సొంత బిడ్డల్లా ఆదరించాలన్నారు. ఆమె వెంట సిడిపిఒ టికెవి.సూర్యకాంతం, సూపర్‌వైజర్ డి.అనిల్‌కుమార్, అంగన్వాడీ హెల్పర్లు, ఆయాలు ఉన్నారు.

త్వరితగతిన పింఛన్ల పంపిణీ

పింఛను సొమ్ము అందిస్తున్న ఎంఎల్‌ఎ, కలెక్టర్

ప్రజాశక్తి - అత్తిలి

ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపర్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలిలో గురువారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి పాల్గొన్నారు. బల్లిపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రాధాకృష్ణ మాట్లాడుతూ పి4 పద్ధతిన అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో 36 వేల పెన్షన్లు పంపిణీ త్వరితగతిన నిర్వహిస్తున్నారని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

4 లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనం రూ.26 వేలు, 8 గంటల పని అమలుకు కార్మికులు ప్రతినబూనాలి

20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

వ్యకాస రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం

వేలాది మంది కార్మికులతో భారీ ప్రదర్శన

కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్

తాడేపల్లిగూడెంలో..

భీమవరంలో..



తణుకులో..

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసంబద్ధ విధానాలతో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, సామాన్య ప్రజల జీవన స్థితిగతుల్లో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు, కనీస వేతనం రూ.26 వేలు, 8 గంటల పని అమలుకు మేడే సాక్షిగా కార్మికులు ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మె వీటన్నింటికీ దిక్సూచిగా మారనుందని తెలిపారు. కార్మికవర్గమంతా ఒకే తాటిపైకి వచ్చి సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భీమవరంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి మంతెన సీతారాం మాట్లాడుతూ నయా ఉదారవాద విధానాలను తిప్పికొట్టాలన్నారు. వారానికి 30 గంటలు పనిచేయాలని కార్మిక సంఘాలు చెబుతుంటే, 90 గంటలు పని చేయాలని కార్పొరేట్ శక్తులు చెబుతున్నాయన్నారు. దీనికి కేంద్రం సైతం వత్తాసు పలుకుతోందని, దీన్ని తిప్పికొట్టాలని అన్నారు. దేశంలో కార్పొరేట్ కమ్యూనల్ పరిపాలన సాగుతుందన్నారు. కార్మికులే రాజ్యం ఏలాలని, ఆ విధంగా కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్.శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎన్.రాజు మాట్లాడారు. ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు షేక్ వలీ, సీతారాం ప్రసాద్ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కలిపిండి సత్యనారాయణ, షాప్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి.సీతారామయ్య, యుటిఎఫ్ జిల్లా నాయకులు పట్టాభిరామయ్య, అంగన్వాడీ వర్కర్స్ నాయకులు మహాలక్ష్మి, వరలక్ష్మి, ఉదయభాస్కరరావు, టి.నాగేశ్వరరావు, కె.కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికోద్యమం విస్తరించాలి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి

బ్రిటీష్ కాలం నాటి హక్కులు, చట్టాలను, 1991 తర్వాత చేసిన చట్టాలు, రాయితీలను ప్రస్తుత పాలకులు తొలగిస్తున్నారని ఉపాధ్యాయ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి అన్నారు. రాజ్యాంగాన్ని కాలరాసే వాళ్లంతా అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహాలకు పూలదండలు వేయడం ఎంతవరకూ సమంజసమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలతో కార్మికోద్యమం మరింత విస్తరించాలన్నారు. గ్లోబలైజేషన్ పేరుతో కార్మికులను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. కులం, మతం పేరుతో కార్మికులను విభజిస్తున్నారని ఆరోపించారు. దీన్ని కార్మిక వర్గం గుర్తించి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్

కాశ్మీర్లో ఉగ్రదాడిని ప్రతిఒక్కరూ ఖండించాలని, 23 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. 1886లో సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు సాగుతున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. రోజుకు 8 గంటల పని అమలుకు మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులకు 44 రకాల చట్టాలుంటే 29 చట్టాలను కేంద్రం రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, కార్మికుల ప్రతిఘటనతో వీటి అమలు ఆపారని అన్నారు. కనీస వేతనం రోజుకు రూ.178, అంటే నెలకు రూ.4620 సరిపోతుందని కేంద్రం నోటిపై చేసిందని, ఇదెక్కడి దారుణమని ప్రశ్నించారు. ప్రస్తుత పాలకులు కార్పొరేట్ అనుకూల విధానాలతో, కార్మికులకు వ్యతిరేకంగా ముందుకెళ్తున్నారని, వీటిని ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఆకట్టుకున్న భారీ ప్రదర్శన

పట్టణంలో వేలాది మంది కార్మికులతో నిర్వహించిన మహా ప్రదర్శన ప్రజానీకాన్ని ఆకట్టుకుంది. ప్రదర్శనకు ముందు భాగంలో ఎంఎల్‌సి గోపీమూర్తి, వ్యకాస రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు నిలిచారు. భారీ జెండాలతో వేలాది మంది కార్మికులు ముందుకు నడిచారు. సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి మావుళ్లమ్మ గుడి రోడ్డు మీదుగా ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్, గాంధీచౌక్, నటరాజ్ థియేటర్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి గుడి రోడ్డు, బొంబాయి స్వీట్ సెంటర్ మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్, పోలీస్ బొమ్మ సెంటర్, అన్నపూర్ణ థియేటర్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఇండియన్ బ్యాంక్ రోడ్, మావుళ్లమ్మ గుడి రోడ్డు నుంచి సిఐటియు జిల్లా కార్యాలయానికి చేరుకుంది. డిజె శబ్దాలు, తీన్మార్ డప్పులు, కార్మికుల నినాదాలతో పట్టణం హోరెత్తింది.

తాడేపల్లిగూడెం: సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పట్టణంలో అన్ని యూనియన్ కార్యాలయాలు, పని ప్రదేశాల్లో సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. అనంతరం భీమవరం రోడ్డులోని ఎన్‌కె గ్రౌండ్‌లో సిఐటియు పట్టణాధ్యక్షులు జవ్వాది శ్రీను అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం ఎన్‌కె గ్రౌండ్ నుండి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటీషు కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడం తగదన్నారు. మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడానికి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. కరెడ్ల రామకృష్ణ, కాసా శ్రీదేవి, బంకురు యశోద, సత్తి కోదండరామిరెడ్డి, చిటికిన రాము, చల్లా చంద్రరావు, జవ్వాది శ్రీను, తాటిపర్తి గణేశ్వరరావు, ధనాల వెంకటరావు, ఎం.గంటలరావు, అధికారి శ్రీను, గొర్రెల సతీష్‌కుమార్, ఎన్.కృష్ణ, దేశంశెట్టి సతీష్, పి.రమణ, వి.రామారావు పాల్గొన్నారు.

తణుకు: కార్మికుల హక్కులు కాలరాస్తే ఏ ప్రభుత్వమైనా గద్దె దిగాల్సిందేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మేడే సందర్భంగా నిర్వహించిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్పొరేట్లకు కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నాలు విరమించుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని కేంద్రాన్ని హెచ్చరించారు. ప్రభుత్వరంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపైనే ఉందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన కార్మికులు పిల్లలకు బహుమతులు అందజేశారు. కార్మికులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి గోస్తనీ, కోర్టు, నరేంద్ర సెంటర్, ప్రభుత్వాసుపత్రి మీదుగా వెంకటేశ్వర సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జరిగింది. ఈ కార్యక్రమానికి మండలాధ్యక్షులు ఎన్.ఆదినారాయణబాబు అధ్యక్షత వహించారు. సిఐటియు మండల కార్యదర్శి గుబ్బల గోపి, సొసైటీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, ఎల్‌ఐసి ఏజెంట్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పిఎల్.నర్సింహారావు, గార రంగారావు, ఎన్.రామారావు, అన్నెం సూర్యనారాయణ, వాన్‌బ్రి యూనియన్ కార్యదర్శి వల్లూరి వెంకటేశ్వరరావు, హర్షవర్ధన్, జట్టు మేస్త్రీలు రమణ, సూరిబాబు, ఎన్.చిన్నారావు, కృష్ణారావు, ఎస్.బాలాజీ, శ్రీనివాసరావు, ముత్యాలరావు, భారతి, శారద, వరలక్ష్మి, ఎ.శ్రీనివాస్, రామకృష్ణ, ఉండ్రాజవరపు శ్రీనివాసరావు, గోవింద్, మధుశీల, కనకదుర్గ, ధనలక్ష్మి, పాపారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాశ్మీర్‌లో ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.

కలిసి పోరాడుదాం.. హక్కులను కాపాడుకుందాం

ప్రజాసంఘాల రాష్ట్ర నేత బి.బలరాం



ఆకివీడులో ర్యాలీ

ప్రజాశక్తి - ఆకివీడు

అంతా సమైక్యంగా కలిసి పోరాడుదామని, తద్వారా రాజ్యాంగ బద్ధంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందా అని ప్రజాసంఘాల రాష్ట్ర నేత బి.బలరాం పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా స్థానిక వెలమపేట రామాలయం వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యాన బహిరంగ సభ నిర్వహించారు. పెంకి అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో బలరాం మాట్లాడారు. పాలకుల దౌర్జన్యాలను తిప్పికొట్టేలా కార్మికవర్గం సంఘటితం కావాలన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చి దేశ సంపదను దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం కార్మికులను గాలికొదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ విధించిన అదనపు పన్నుల భారం వల్ల మన జిల్లాలోని ఆక్వా రైతులు బాధపడ్డారన్నారు. కార్మికులకు కనీస వేతనాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సభలో సిఐటియు మండల కార్యదర్శి కె.తవిటినాయుడు, నేతలు తమ్మిశెట్టి కృష్ణ, మల్లెపూలు సత్యనారాయణ, తోట పద్మ, ఆర్‌వి.నారాయణ తదితరులు మాట్లాడారు. అనంతరం రామాలయం వద్ద నుండి దొరగారి చెరువు, జాతీయ రహదారి మీదుగా ఎస్.టర్నింగ్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజాసంఘాల నాయకులు బివి.వర్మ, డి.రవితేజ, ఎస్.ఉదయకుమారి, డోకల లక్ష్మి, బి.కల్యాణి, బి.పార్వతి, బి.రాంబాబు, ఎస్.కిసింజర్, సందక సూరిబాబు, బత్తిల అప్పారావు, ఎల్.బలరాం, పవన్, ఈశ్వరరావు, బొర్రా సత్యం తదితరులు పాల్గొన్నారు.

చట్ట సవరణలు చేసేలా చట్టసభలు : గోపీమూర్తి



మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

భీమవరం: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులతోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి చట్టాలు చేయాల్సిన చట్టసభలు చట్ట సవరణలు చేసేలా సభలుగా మారాయని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో మేడే, పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీమూర్తి పతాకాన్ని ఆవిష్కరించి సుందరయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం అధ్యక్షత వహించగా గోపీమూర్తి మాట్లాడారు. కార్మికులు, ఉద్యోగులు తదితరులు పోరాటాల ద్వారానే చట్టాలుచ హక్కులు సాధించుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ చట్టాలను, హక్కులను కాలరాసేలా సవరణలు, రద్దు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై అంతా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్.కుమార్‌బాబ్జి, జి.రామకృష్ణంరాజు, కె.శ్రీరామకృష్ణప్రసాద్, డి.ఏసుబాబు, ఆడిట్ కమిటీ సభ్యుడు జి.అబ్రహం, జెవివి జిల్లా అధ్యక్షులు చింతపల్లి ప్రసాదరావు, కోశాధికారి మల్లుల శ్రీనివాస్, యుటిఎఫ్ నేతలు ఎం.నరసింహయ్య, బిఆర్‌ఎంకె.స్వామి, బి.నాగబాబు, జివి.మురళీధర్, పి.ఆరోగ్యం పాల్గొన్నారు.

చేపలచెరువు తవ్వకం ఆపాలి

ఏలూరుపాడు వాసుల ఆందోళన

ప్రజాశక్తి - కాళ్ల

ఏలూరుపాడులో తాగునీటి చెరువుకు సమీపంలో తవ్వుతున్న ఆక్వా చెరువును నిలుపుదల చేయాలంటూ గ్రామస్తులు గురువారం ఆందోళన చేశారు. ఏలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయానికి పార్టీలకతీతంగా పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని చేపల చెరువు తవ్వకంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచి భూపతిరాజు వెంకట జగ్గరాజు ఇంటి వద్దకు చేరుకొని చేపల చెరువు తవ్వకాలు నిలిపివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. అవసరమైతే తమను ఎంఎల్‌ఏ వద్దకు తీసుకెళ్లాలని కోరుతూ అతని చుట్టూ బైఠాయించారు. చెరువు తవ్వకానికి సిద్ధమవుతున్న రైతుతో సర్పంచి ఫోన్లో మాట్లాడారు. రెండు రోజుల పాటు తవ్వకం పనులు నిలిపివేయాలని వివరించారు.

మంత్రిచే వృద్ధులకు పింఛన్లు అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పూలపల్లిలో గురువారం వృద్ధులకు రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పింఛను సొమ్ము అందజేశారు. ఇంటి అరుగు మీద కూర్చున్న వృద్ధురాలిని పేరు అడిగి టిఫిన్ చేసావా, ఆరోగ్యం బాగుందా అంటూ పలకరించి చంద్రబాబు పంపారని రూ.నాలుగు వేలను ఆమెకు మంత్రి అందజేశారు. మరో ఇద్దరికి మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌తో కలిసి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు రూ.3 నుంచి రూ.4 వేలు, వికలాంగులకు రూ.3 నుంచి రూ.6 వేలు, మంచం మీద ఉన్న వారికి రూ.5 వేలు నుంచి రూ.10 వేలు, 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోడి విజయభాస్కర్, ఎండిఒ ఉమామహేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పాల శ్రీను, ఎలక్ట్రికల్ ఎఇ శ్రీహరిరాజు, గుబ్బల హరిప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సుందరయ్య

ప్రజాశక్తి - తణుకు

శ్రామికవర్గ రాజ్యంకోసం ఎత్తిన జెండా దించకుండా జీవితాంతం పోరాడిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా నాయకులు కె.రాజా రామ్మోహన్‌రాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ అన్నారు. గురువారం సుందరయ్య జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయ్, ప్రతాప్ మాట్లాడుతూ నేటి రాజకీయాలు అంతా డబ్బు మయం అయిపోయాయన్నారు. ఆయన ఆశయ సాధనకు సిపిఎం పని చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో గార రంగారావు, నాగరత్నం, గోపి, వైటి రామకృష్ణ, పిఎల్ నర్సింహారావు, నాగబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి నుండి కిశోర బాలికలకు సమ్మర్ క్యాంపులు

పెనుమంట్ర:ఈ నెల 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకూ పెనుమంట్ర ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల్లో కిశోర బాలికలకు ప్రతి మంగళవారమూ, శుక్రవారాల్లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులచే సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ అంగర కృష్ణకుమారి గురువారం ఇక్కడ తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపుల నిర్వహణ కోసం విలేజ్ లెవెల్ కమిటీలో మహిళా సంరక్షణా కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్త, విలేజ్ ఆర్గనైజర్, ఎఎన్‌ఎం, ఆశాలకు చెందిన ఐదుగురు సభ్యులుగా ఉంటారని మహిళా సంరక్షణా కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో కిశోర బాలికలకు విద్య ప్రాముఖ్యత, వ్యక్తి గత సంపూర్ణ ఆరోగ్యం, రుతు సమయంలో పరిశుభ్రత, రోజూ తీసుకోవాల్సిన పోషకాహారం తదితర వాటి గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

రాష్ట్ర లీగల్ అడ్వయిజర్‌గా మున్వర్

భీమవరం టౌన్:వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా లీగల్ అడయిజర్‌గా ఎమ్‌డి మున్వర్ నియమితులైనట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం విజయవాడలో పార్టీ ప్రథమ రాష్ట్ర మహాసభ ఘనంగా జరిగిందన్నారు. ఈ సభలో నూతన కార్యవర్గం ఎన్నికల్లో భాగంగా తనను లీగల్ అడయిజర్‌గా పార్టీ నియమించిందన్నారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు డ్రాయింగ్‌లో శిక్షణ

గణపవరం:వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గణపవరం లైబ్రరీలో గురువారం విద్యార్థులకు డ్రాయింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు గ్రంథ పాలకురాలు సుభాషిణి తెలిపారు. డ్రాయింగ్‌తో పాటు చెస్ క్యారమ్స్ ఆడించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడి సుబ్బారావు, చదువరుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతుల్లో గురువారం నాలుగో రోజు విద్యార్థులకు గ్రంథాలయంలోని కథలు పుస్తకాలు చదివించడం, పుస్తక సమీక్షను రిసోర్స్ పర్సన్ ప్రత్తి వీరాస్వామి వివరించారు. విద్యార్థులకు కొప్పెల్ల శ్రీనివాస రావు 5 కళల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. జనార్ధనరావు విద్యార్థులకు 'అమ్మ కొడుకు' నీతికథ, పొడుపు కథలు చెప్పారు. శిబిరంలో 35 మంది విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ అధికారి వానపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పెనుమంట్ర:ప్రస్తుత పోటీ ప్రపంచంలో జనరల్ నాలెడ్జ్ ప్రతి విద్యార్థీ కలిగి ఉండాలని మానవత పెనుమంట్ర శాఖ అధ్యక్షులు, విశ్రాంత పీడీ కర్రి కృష్ణా రెడ్డి అన్నారు. గురువారం మార్టేరు శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోని విషయాలపై అవగాహన ఉంటే విజయాలు వెంట వస్తాయన్నారు. శిబిరంలో రెగ్యులర్ ట్యూటర్, విశ్రాంత ఉపాధ్యాయిని పడాల సువర్ణగౌరి పిల్లలకు ఇంగ్లీష్‌కు కథలు, తెలుగు నీతి కథలు వివరించారు. శిబిరంలో కె.ఝాన్సీ, కె.తరుణ్, యువి.రేష్మ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు

తాడేపల్లిగూడెం:కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా తాడే పల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందరాబాషా ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ గ్రామ్ కార్డులను నమోదు చేయించుకోవాలన్నారు. కార్మికుల హక్కులు, బాధ్యతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ ఎస్.సూర్యకిరణ్‌శ్రీ, రెండో జిల్లా అదనపు జడ్జి లలితకుమారి పాల్గొన్నారు.

నరసాపురం : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్‌కాలనీలోని గృహ నిర్మాణ పనివారల సంఘం భవనం వద్ద నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి జి.గంగారాజు ముఖ్య అతిథిగా పాల్గొని మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ వారికి సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సిఐ బి.యాదగిరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.బాలాజీ, లీగల్ సర్వీసెస్ నామినేటెడ్ సభ్యులు సిహెచ్ దానయ్యనాయుడు, వైడి.ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇపిఎఫ్ ఉద్యోగుల కనీస పెన్షన్ పెంచాలి

ఆకివీడు:ఇపిఎఫ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని సహకార గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొబ్బిలి బంగార్రాజు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా కార్మికుల తరఫున స్వాగతం పలుకుతున్నామన్నారు. పెన్షన్ పెంచుతామంటూ పదేళ్ల నుంచి ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెన్షన్ 9000 రూపాయలుగా నిర్ణయిస్తామంటూ కార్మిక కర్షకుల వ్యయ రూపాయలుగా ఐతక మండల విద్యారం అన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందన

ఆచంట:వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహిళా జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన పది, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులను జెడ్‌పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి గురువారం అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నేలపూడి బేబీ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆచంటలో కోలాటం ఆడుతున్న మహిళలు

పాలకొల్లులో..

పెనుమంట్రలో..

గణపవరంలో..

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

ప్రజాశక్తి - వీరవాసరం

ఐక్యత పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గమని చెప్పింది మేడేనని సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు అన్నారు. వీరవాసరంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో వీరవాసరం పంట కాలువ నుంచి ర్యాలీ చేపట్టారు. బస్టాండ్ వద్ద సభ నిర్వహించారు. పెరిక్కిపాలెంలో మేడే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జుత్తిగ నరసింహమూర్తి, బొర్రా అలమహారాజు, బాలం విజయ్‌కుమార్, సుబ్బారావు, జ్యోతిబసు, కె.సత్తిబాబు, డి.వరలక్ష్మి పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి అన్ని విధాలా సహకరిస్తానని ఎంఎల్‌ఎ రామాంజనేయులు అన్నారు. వీరవాసరంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఎంఎల్‌ఎ మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, కోళ్ల నాగేశ్వరరావు, వీరవల్లి చంద్రశేఖర్, బండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొగల్తూరు : మేడే సందర్భంగా సిపిఎం, సిఐటియు నాయకులు ఆదూరి సాంబమూర్తి, కంచర్ల సత్యనారాయణ స్థానిక పార్టీ కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం భారీ ప్రదర్శన చేశారు. కార్యక్రమాల్లో నాయకులు ఒడుగు శ్రీను, ఎడ్ల చిట్టిబాబు, వీర పాండురంగారావు, కొత్తపల్లి నాగరాజు, ఏడుకొండలు, కె.దుర్గ పాల్గొన్నారు.

కాళ్ల : స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్షులు గొర్ల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్టాండ్ సెంటర్లో సభ నిర్వహించారు. అనంతరం కార్మికులు పెద్ద ఎత్తున చేపట్టిన ర్యాలీ రామాలయం సెంటర్ వరకూ సాగింది. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మండా సూరిబాబు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్ యూనియన్ లీడర్స్ దావులూరి మారతమ్మ, పైడితల్లి, సిఐటియు నాయకులు జి.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిరుమాని శ్రీనివాసు పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండలంలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ, ఆశా కేంద్రాల వద్ద, పిహెచ్‌సిల వద్ద గ్యాస్ కంపెనీల వద్ద జెండాను ఎగురవేశారు. బ్రాహ్మణ చెర్వు సెంటర్లో ఇటీవల టెన్త్ ఫలితాల్లో విజేతలుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఘనంగా సన్మానించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల హరేరామ్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కుసంపూడి సుబ్బరాజు, జిల్లా నాయకులు దిగ్గుబాటి జ్యోతి, ఐద్వా జిల్లా అధ్యక్షులు కేతా పద్మజ, సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

గణపవరం : సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా స్థానిక బిటి రణదివే భవనం వద్ద అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాటుక ఝాన్సీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ గణపవరం ప్రధాన వీధుల వెంట సాగింది. పోలీస్ ఐలాండ్ వద్ద జరిగిన సభకు సిఐటియు మండలాధ్యక్షులు ఎం.పెంటారావు అధ్యక్షత వహించారు. జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. కౌలురైతు సంఘ జిల్లా సహాయ కార్యదర్శి పెచ్చెట్టి నరశింహమూర్తి, సిఐటియు మండల కార్యదర్శి గోవిందు, క్రిస్టియన్ మైనార్టీ అసోసియేషన్ మండల నాయకులు శేఖర్‌బాబు, సిఐటియు నాయకులు బి.రామకోటి, పి.వరలక్ష్మి, ఆర్.వెంకటరమణ పాల్గొన్నారు.

ఉండి : సిఐటియు ఆధ్వర్యంలో ఉండి మెయిన్ సెంటర్లో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా యూనియన్ నాయకులు హసీనా బేగం అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం కామ్రేడ్ సిరికి రాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నరసాపురం : మేడే సందర్భంగా పట్టణంలోని వివిధ కూడళ్లలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి ఎర్ర జెండాలతో శివాలయం సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ జరిగిన సభలో సిఐటియు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, వామపక్ష మేధావి గాడి నెహ్రూరు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు నల్లి తామస్, బజారు జట్టు నాయకులు కోరాడ బద్రి, పొన్నాడ మల్లేష్, సిఐటియు నాయకులు నోముల కొండ, బూడిద జోగేశ్వర రావు, పొగాకు నారాయణరావు, కోడి లక్ష్మణ్, జి.ఆజాద్, సందక దుర్గారావు పాల్గొన్నారు.యుటిఎఫ్ భవనం వద్ద సీనియర్ నాయకులు ఎం.మార్కండేయులు యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు వై.స్వామినాయుడు, యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు పి.శాంసన్, అధ్యక్షులు ఎన్‌వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

తణుకు రూరల్ : మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకై కార్మికులు పోరాడాలని కార్మిక నాయకులు పి.దక్షిణామూర్తి అన్నారు. వేల్పూరు సిఐటియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పార్వతీదేవి ఆలయం సమీపంలోని కార్మిక ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు నాయకులు కర్ణాటపు నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు మాట్లాడారు. పార్టీ కార్యదర్శులు వాసా వెంకటేశ్వరరావు, తిరునాథం వెంకటేశ్వరరావు, బిల్డింగ్ సంఘం అధ్యక్షులు ఎర్ర మల్లికార్జునరావు, రజక సంఘం నాయకులు యండమూరి నాగేంద్ర, డి.నాగేశ్వరరావు, సొరపల్లి రామకృష్ణ, వి.నాగేశ్వరరావు, వనసర్ల ప్రమీల పాల్గొన్నారు.

ఆచంట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. మేడే వేడుకలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వైట్ల ఉషారాణి, నాయకులు బండి రంగారావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. గోపాలన్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కేతా వెంకటేశ్వరరావు, జిల్లా సొసైటీ సంఘం అధ్యక్షులు పారుపల్లి ఏసురత్నం మాట్లాడారు. అనంతరం ఆచంట రామేశ్వర స్వామి ఆలయ ఆవరణ నుంచి, కచేరీ సెంటర్ మీదుగా గోపాలస్వామి దేవస్థానం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. కచేరీ సెంటర్లో మానవహారం నిర్వహించి ప్రేరేప మృత్యుంజయుడు, తాళ్ల బస మల్లయ్య, దిగుపాటి ప్రకాశరావు స్తూపం వద్ద సిపిఎం నాయకులు సిపిఎం జెండాలను ఎగరవేసి నివాళులర్పించారు. ఆచంట, కొడమంచిలి, పెద్దమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, వల్లూరు, పెనుమంచిలి ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు, అయోధ్యలంకల్లో సిఐటియు జెండాలు ఎగరవేశారు.

నరసాపురంలో

మేడే సందర్భంగా మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మహిళలు కోలాటం ఆడారు. ఈ కోలాటం మేడే ర్యాలీలో హైలెట్‌గా నిలిచింది. అనంతరం ఆచంట వేమవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు అంగన్వాడి ఆయా ఆకుమర్తి భాగ్యవతి, పెదమల్లం గ్రామానికి చెందిన సీనియర్ ఆశా కార్యకర్త నక్క వీరమ్మలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, గ్యాస్ వర్కర్లు, రైస్ మిల్ కార్మికులు, బజార్ చెట్టు కార్మికులు, డ్వాక్రా సిఎలు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని చించినాడ, యలమంచిలి, ఏనుగువానిలంక, కలగంపూడి, బాడవ, మేడపాడు, కట్టుపాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల, చింతదిబ్బ, కాంబొట్లపాలెం, గుంపర్రు తదితర గ్రామాల్లోని కార్మిక కర్షకులు, ఉద్యోగులు ఆయా గ్రామాల్లో ఎర్రజెండాలు చేతబట్టి బైక్ ర్యాలీలు, ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో సిపిఎం సీనియర్ నేత కేతా సూర్యారావు, వ్యకాస జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిఐటియు నేత దేవ సుధాకర్, కె.శ్రీవర్ధిని, యుటిఎఫ్ నాయకులు క్రాంతికుమార్, ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు, రైతు సంఘం నాయకులు పల్లి జార్జి బాబు, కెవిపిఎస్ నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం నేత గూడూరు నాగేశ్వరరావు మాట్లాడారు. **పాలకోడేరు :** బిజెపి కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దూసి కళ్యాణి పిలుపునిచ్చారు. పాలకోడేరులో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సీనియర్ కార్మికుడు వెంకట్రావు జండాను ఆవిష్కరించారు. అనంతరం రావి చెట్టు సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించి మూడు రోడ్ల కూడలిలో మానవహారం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి శేషపు అశ్రియ్య, సిఐటియు నాయకులు దున్నా మరియమ్మ, శాలిని, కుమార్, గోపాలరాజు, సుబ్బారావు, చేబోలు శ్రీను పాల్గొన్నారు. విస్సాకోడేరులో కార్మిక జెండాను సిపిఎం మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య ఆవిష్కరించారు. శృంగవృక్షంలో పల్లెంభీమన్న, పాలకోడేరులో దున్న మరియమ్మ, మోగల్లులో పాల వెంకటస్వామి జెండాలను ఆవిష్కరించారు.

తాడేపల్లిగూడెం : నవాబుపాలెం, జగన్నాథపురం, కొమ్ముగూడెం, బంగారుగూడెం, మాధవరం, ఇటుకులకుంట, వెంకట్రావు పాలెం గ్రామాల్లో మేడే వేడుకలు, పతాకవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి.సత్యనారాయణ, మండల నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. సిపిఎం నాయకులు కండెల్లి రమేష్ బాబు, జి.కేశవ, ఆర్.ప్రసన్న, పాల్పురి సత్యవతి, వెంకటరమణ, మల్లిపూడి సీతామాలక్ష్మి, మాగంటి చింతారావు పాల్గొన్నారు. వెంకట్రావుపాలెం, నీలాద్రిపురంలో వ్యకాస ఆధ్వర్యంలో మేడేను ఉపాధి కూలీలు పని ప్రదేశాల్లో నిర్వహించారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు, మండల కార్యదర్శి కండెల్లి రమేష్‌బాబు, రైతు సంఘం జిల్లా నాయకులు పాలుపూరి సత్యనారాయణ మాట్లాడారు.

పెనుగొండ : సిఐటియు ఆధ్వర్యాన పార్కు సెంటర్ నుంచి వాసంశెట్టి వీరన్న స్తూపం వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిఐటియు జెండాను ఆవిష్కరించిన సిఐటియు మండల సహాయ కార్యదర్శి కానూరి తులసి, నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశాలు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : వెంప బస్టాండ్ సెంటర్లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇంజేటి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేరేడుమిల్లి సంసోను రిటైర్డ్ మాస్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో కనుమూరి కృష్ణంరాజు, కోడి సత్యనారాయణ, పెదపాటి శుభకరం, ఇంజేటి రవికుమార్, శ్రీనివాసరాజ్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

పోదూరు : కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఏకం కావాలని మాజీ ఎంఎల్‌ఎ, సిఐటియు జిల్లా సభ్యులు దిగుపాటి రాజగోపాల్ అన్నారు. ముందుగా సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. రాజగోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు బి.వెంకట్రావు,

పెంటపాడులో..

ఎం.మోజేష్, ప్రకాష్‌రావు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇరగవరం : కార్మికుల హక్కుల కోసం పోరాడడమే మేడే అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు అడ్డగర్ల అజయకుమారి అన్నారు. ఇరగవరం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ప్రదర్శన నిర్వహించి, జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కామన మునిస్వామి, ఇ.సత్యనారాయణ, జుత్తిగ రామాంజనేయులు, బొంతు సూరిబాబు, విజయ్‌కుమారి, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు సిపిఎం కార్యాలయం వద్ద జెండాలను యర్రా కృష్ణారావు, సిఐటియు జెండాను గుబ్బల సత్యనారాయణ ఆవిష్కరించారు. వీవర్స్ కాలనీ వద్ద సిపిఎం జెండాను అరటకట్ల నారాయణమ్మ ఆవిష్కర్కించారు. సిఐటియు నాయకులు జవ్వాది శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం సంఘం కార్యాలయం నుంచి కార్మికులు గాంధీ బొమ్మల సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ చల్లా సోమేశ్వరరావు జెండావిష్కరణ చేయగా తాలబత్తుల గంగరాజు సుందరయ్య విగ్రహానికి నివాళులుర్పించారు. లక్ష్మి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, సబ్బు అంజలి, రత్తయ్య, అప్పారావు పాల్గొన్నారు.

పెంటపాడు : ప్రజాసంఘాల కార్యాలయాల వద్ద సిఐటియు జెండాను సిఐటియు పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల బాబూరావు ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం జెండాను చిర్ల పుల్లారెడ్డి, ఎస్‌బిఐ వద్ద దూలం ప్రసాద్, సిరపవరపు రంగారావు, అలంపురంలో లంక అప్పారావు, యానాలపల్లిలో మరపట్ల దానయ్య, పరిమళ్లలో పి.పెద్దిరాజు, దర్శిపరులో జె.శ్రీనివాస్, ముదునూరులో వడ్డీ సత్యనారాయణ, రాచర్లలో పనసయ్య, రాచూరులో జెండాలను ఆవిష్కరించారు. అనం తరం వందల మందితో ర్యాలీ నిర్వహించి, ఎస్‌టిన్ స్కూల్లో బహిరంగ సభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సిరపవరపు రంగారావు మాట్లాడారు. చిర్ల పుల్లారెడ్డి, బి.నాగేశ్వరరావు, శ్యామలా కుమారి, అనురాధ, జయంతి, అచ్చమ్మ, సన్యాసిరావు, పాల్గొన్నారు.

పెనుగొండ : సిద్ధాంతం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి బస్టాండ్, గ్రామ పంచాయతీ మీదుగా కార్మికులు ర్యాలీ నిర్వహించారు. రాజేష్ సెంటర్లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కప్పల రత్నరాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు నాగి శెట్టి గంగారావు, పులిదిం డి రామారావు, కార్మిక ఉద్యమ మద్దతుదారులు ఎన్.సత్యనారాయణ, కడలి సత్యనారాయణ, డి.మారుతి, బలువు కేథారి పాల్గొన్నారు.

కార్మికులతో రిక్షా తొక్కిన మంత్రి నిమ్మల

పాలకొల్లు : సిఎం చంద్రబాబు కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మేడే సందర్భంగా ఆయన మండుటెండలో వందల మంది కార్మికులతో కలిసి పాలకొల్లులో రిక్షా తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు 4 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో పాల్గొన్న కార్మికులకు టీషర్టు, టవల్స్ రామానాయుడు అందజేశారు.

మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - భీమవరం

డిఎన్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బలుసుమూడి రోడ్లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని డిఎన్‌ఆర్ విద్యా సంస్థల సెక్రెటరీ, కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎండల తీవ్రత దృష్ట్యా మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అసిస్టెంట్ సెక్రటరీ ఆర్.రామకృష్ణంరాజు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ చేసే ప్రతి కార్యక్రమానికి కళాశాల యాజమాన్యం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేయడం పట్ల కళాశాల అధ్యక్షులు జివి.నరసింహారాజు, సెక్రటరీ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కలిదిండి సత్యరాజు, పాతపాటి సీతారామరాజు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ మెడికల్ క్యాంపులు, దాతల సహకారంతో రెండేళ్ల నుంచి మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వాకర్స్ ఉపాధ్యక్షులు సాగి త్యాగరాజు, జాలీ వాకర్ జి.అప్పలరాజు, పిఆర్‌ఒ కె.సూర్యప్రకాష్, కమిటీ సభ్యులు బి.శ్రీనివాస్, ఆర్.వెంకట్రావు, డీఎ ఎడిటర్ ఎస్.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు. ఈ కమురువడ రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు గులిపల్లి పెద్దిరెడ్డి, రాగాల కృష్ణారెడ్డి, రాగాల ఆదినారాయణరెడ్డి, సంఘం అధ్యక్షులు దల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

కాళ్ల:యువతి అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. వేంపాడు బ్రాంచి పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న యువతి తిరుమల శెట్టి శ్రావణి తనతో పాటు పని చేస్తున్న ఆకివీడు మండలం చిన కాపవరం బ్రాంచి పోస్ట్ మాస్టర్ యశ్వంత్‌తో మీటింగ్ ఉందని ఏప్రిల్ 30న బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అంతా వెతికామని, ఇప్పటికీ తిరిగి రాలేదని శ్రావణి అన్నయ్య మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9440796649 నంబర్‌కు తెలపాలని చెప్పారు.

బంగారం చోరీ

గణపవరం:మండలంలోని అప్పన్నపేటకు చెందిన కొప్పెర్ల అప్పారావు తన ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని ఫిర్యాదు మేరకు బుధవారం రాత్రి గణపవరం ఎస్ఐ ఎం.మణికుమార్ సిబ్బందితో బాధితుని ఇంటిని పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. ఈ నెల 29న రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి బీరువాని పగలగొట్టి బంగారు వస్తువులను అపహరించారని అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

In The Court Of The Principal Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 227/2017

Between:

Plaintiff: Bollam Maha lakshmi

Defendant: Bollam Srinu

వాది తరపున చేసిన ప్రకటన

వాది:
బొల్లం మహాలక్ష్మి,
D/o. తాతారావు, స్త్రీ, 33 సం॥లు, D.No: 2-59/1,
బండా పట్టాభిగారివీధి, వేల్పూరు గ్రామం,
తణుకు మండలం,

పై నెంబరు దావా గ్రంథములో శ్రీ కోర్టు వారు ది.14-08-2019న ఇచ్చిన Exparty Decree ని Set a Side చేయమని కోరుచు ప్రతివాది పై కోర్టులో IA No. 1446/2019 పిటీషనును దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు Petition Allow చేస్తూ వాది అయిన మీకు రూ. 5,000/-లు ఖర్చులు చెల్లించమని ఆర్డరు వేసియున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ఖర్చులు చెల్లించుటకు మీ తరపున అడ్వకేట్ గారిని సంప్రదించగా, ఆయన మీ తరపున No Instructions చెప్పినందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు నోటీసు పంపించిననూ మీకు అమలు కానందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులలోగా మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ తాలుకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసిందిగాను అట్లు కాని యెడల కోర్టు వారు పై పరోక్షమున తీర్మానించుదురని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

M. Prakasam,
M. Prameela,
Advocates,
Tanuku

Tanuku
Dt: 30-04-2025

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 39/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri Majji Sunil Kumar & another ...Opponent

Opponent No.1: Sri. Majji Sunil Kumar, S/o. Satya Raju, Hindu, Male, Aged 38 Years. RKS Residency 2nd Floor, Flat No. 202 opp. Zilla Parishad, Near New Bus Stand, N.R.Pet, Eluru, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంథములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంథము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 39/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri Danthamalla Varaprasad & others ...Opponents

Opponent No.7:
Smt. Vemuri Vazarakumari,
W/o. Varadaraju, Hindu, Female, Aged 48 Years.
Attender, Indian Bank, Pedapadu, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంథములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంథము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 46/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Smt. Chedella Anusha & others ...Opponents

Opponent No.1:
Smt. Chedella Anusha,
W/o. Ramesh, Hindu, Female, Aged 33 Years.
D.No. 26-5-25, Kummala Street, Balusumudi, Bhimavaram, W.G.Dist.

Opponent No.4:
Smt. Talluri Suni Christiana,
W/o. G. Pumababu, Christian, Female, Aged 33 Years. Junior Assistant, Z.P. High School, Polamuru, Penumantra (M), W.G.Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంథములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంథము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 40/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Sri Satunuri Saman Raju & others ...Opponents

Opponent No.3:
Sri. Maragani Dhana Venkata Prasad,
S/o. Ratnala Rao, Hindu, Male, Aged 31 Years. Second Grade Teacher, MPUP School, Asannagudem, Lingapalem (M), Eluru Dist.

Opponent No.4:
Sri. Kukuti Bhima Rao,
S/o. Prasada Rao, Hindu, Male, Aged 31 Years. Second Grade Teacher, MPUP School, Asannagudem, Lingapalem (M), Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంథములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంథము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 44/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy ...Disputant
And
Smt. Budida Jhansi Harika & others ...Opponents

Opponent No.1:
Smt. Budida Jhansi Harika,
W/o. Durgaram, Hindu, Female, Aged 34 Years. Vidyavikas Back Side, Telecom Nagar, 2nd Road, Satrampadu, Eluru, Eluru Dist.

Opponent No.2:
Sri. Devarapalli Durga Ram,
S/o. Babu Rao, Hindu, Male, Aged 34 Years. Junior Assistant, Z.P. High School, Monduru, Pedavegi (M), Eluru Dist.

Opponent No.3:
Sri. Devarakonda Venkata Krishna Kishore,
S/o. D. Uma Maheswara Rao, Hindu, Male, Aged 41 Years. Junior Assistant, Horticulture Department, o/o Asst Director of Horticulture Office, Nuzvidu, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్పూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంథములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంథము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)